## భూముల బాధలు పోయినయ్



హనుమకొండ : తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల బాధలు లేకుండా పోయినయ్. సీఎం కేసీఆర్ ధరణి తేవడంతో గొడవలు జరగడం, ఆఫీసులు, అధికారుల చుట్టూ తిరగడం, లంచాలు ఇవ్వడం బంద్దైంది. తహసీల్దార్ ఆఫీసులో అరగంటలలో కాగితాలన్నీ మన చేతికి వస్తున్నాయి. గతంలో ఒకరి భూములు ఒకరి పేరున వచ్చేవి. అవి సరి చేసుకొనేందుకు అధికారులు, దళారులకు లంచాలు ఇచ్చినా పనులు కాకపోయేది. ఇప్పుడు ఎవ్వరికి పైసలు ఇవ్వాల్సిన పని లేకుండా పాసుపుస్తకం అంద జేస్తున్నరు. రైతుల నోట్లో కాంగ్రేసోళ్లు మట్టికొట్టాలని సూత్తాండ్రు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మేది లేదు.. కేసీఆర్‌నే నమ్ముకున్నాం.. కారు గుర్తుకే ఓటు వేస్తాం.

**- దొమ రమేశ్‌కుమార్, కాపువాడ, హనుమకొండ**

## కాంగ్రెస్ పాలనలో కరెంట్‌కు తిప్పలు పడ్డాం



కాజీపేట : కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం తిప్పలు పడ్డాం. కరెంట్ ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతుందో తెలియదు. రాత్రిళ్లు కరెంట్ పెట్టబోయి ఎంతోమంది చనిపోయిండ్రు. సబ్‌స్టేషన్లు, కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినా పట్టించుకున్నోళ్లు లేరు. కష్టపడి పండించిన పంట నీళ్లులేక కళ్లముందే ఎండిపోతుంటే కుటుంబమంతా ఏడ్చేవాళ్లం. కరెంట్ కోసం రాస్తారోకోలు, ధర్నాలు చేసేవాళ్లం. తెలంగాణ ఏర్పాటైన తర్వాత రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇస్తుండడంతో ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుంటున్నాం. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్‌తో మళ్లీ కష్టాలు వస్తాయి. అందరూ ఆలోచించి సీఎం కేసీఆర్‌కే మళ్లా పట్టం కట్టాలి.

**- మెరుగు కొమురయ్య రైతు, సోమిడి**


# వరంగల్ పశ్చిమ
నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

6

ntnews.com

నమస్తే తెలంగాణ

మంగళవారం 28 నవంబర్ 2023




కార్యక్రమంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

## బీఆర్‌ఎస్‌కే మున్నూరుకాపుల మద్దతు

న్యూశాయంపేట, నవంబర్ 27 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు మున్నూరుకాపులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం హంటర్‌రోడ్డులోని అభిరామ్ గార్డెన్‌లో నిర్వహించిన కార్తీక వనభోజనాల కార్యక్రమానికి వినయ్‌భాస్కర్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి మద్దతు పలికారు. దాస్యం గెలుపు కోసం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాపు భవన్ కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి రూ.5.50 కోట్లు తీసుకొచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, పశ్చిమ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, కార్యదర్శి పెరికారి శ్రీధర్, కార్పొరేటర్ చెన్నం మధు, ఏనుగుల మానస, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, కోరబోయిన సాంబయ్య, నాయకులు డాక్టర్ హరిరమాదేవి, మర్రి జనార్దన్, పుప్పాల ప్రభాకర్, కొత్త దశరథం పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 27 : బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ త్రిచక్ర పొదుపు సొసైటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇసంపెల్లి సంజీవ తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. నగరంలో ఆటోడ్రైవర్లకు వినయ్‌భాస్కర్ పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్నారన్నారు. మంద శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గుండా రమేశ్, పసుల యాదగిరి, హరిచంద్రునాయక్, పసునూరి బాబు, అంకూషావలి, మడికొండ బాబు, పిట్ట ప్రకాశ్, కలకోట్ల జయరాం, జిలుకర స్వామి, చీకటి కుమార్, తుల శ్రీను, మేకల ప్రభాకర్, బొల్లం సంజీవ, మేడ పెద్దస్వామి, శంకర్‌నాయక్, కందికొండ పరుశరాములు, బానోత్ శ్రీనివాస్, కుమారస్వామి, ఇల్లందుల కరుణాకర్, సంజీవ, సదానందం పాల్గొన్నారు.

## గౌడ సంఘాల జేఏసీ మద్దతు

కాజీపేట, నవంబర్ 27 : వినయ్‌భాస్కర్‌కు గౌడ సంఘాల జేఏసీ పూర్తి మద్దతును ఇస్తున్నట్లు జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తెలిపారు. కాజీపేటలో బొల్లికొండ యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజు మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు అన్ని విధాలా ప్రయోజనాలు చేకూర్చుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. జేఏసీ అడ్వైజర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నాయకులు గౌని సాంబయ్య గౌడ్, తాడేపల్లి శ్యాంసుందర్, మారగోని విజేందర్ గౌడ్, గిరగాని హరిప్రసాద్, నాగపురి విజయ, గడ్డం సంపత్, జనగాం రమేశ్, పిల్లల సుధాకర్ పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం నిలబెట్టిన కేసీఆర్‌కే మద్దతు



మాట్లాడుతున్న సంగాని మల్లేశ్వర్

నయీంనగర్, నవంబర్ 26 : బడుగుల ఆత్మగౌరవం నిలబెట్టిన బీఆర్‌ఎస్‌కే తమ మద్దతు ఉంటుందని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. కేయూ క్రాస్‌రోడ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చందా మల్లయ్య, నాయకులు వీ తిరుపతయ్య, శివనాగయ్య, శ్రీరాం వీరయ్య, చిన్నాల యశ్వంత్ యాదవ్, గొడిశాల సుదర్శన్ గౌడ్, అప్పని సతీశ్‌కుమార్, డాక్టర్ చాగంటి శ్రీనివాస్, ఆలీశోది రాము, నీలం ప్రనూప్, రాకేశ్ పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా

- చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్
- అందుబాటులో ఉండే నాయకుడితోనే అభివృద్ధి
- కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్
- 60వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ ర్యాలీ
- నగరంలో కొనసాగుతున్న ప్రచారం



నయీంనగర్ : మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్...



ప్రచారంలో పాల్గొన్న దాస్యం అభినవ్‌భాస్కర్

నయీంనగర్, నవంబర్ 27: వచ్చే ఎన్నికల్లో గెలిస్తే పశ్చిమ నియోజకవర్గంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో గ్రేటర్ 60వ డివిజన్‌లో సోమవారం కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి పోచమ్మతల్లి ఆలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని అనేక సమస్యలను ప్రజల నుంచి దూరం చేశానని చెప్పారు. అనంతరం దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేశబోయిన అరుణా శ్రావణ్, డివిజన్ ఇన్‌చార్జి వేణు, డివిజన్ అధ్యక్షుడు రాంరాజ్, 59వ డివిజన్ అధ్యక్షుడు సుహాస్, పావని పాల్గొన్నారు. అలాగే, 52వ డివిజన్‌లో బీఆర్‌ఎస్వీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, వీరేందర్, సుగుణాకర్, పరశురాం, అనిల్, మసూద్, సయ్యద్ పాషా, అస్లాం, కిశోర్, రాజేశ్ పాల్గొన్నారు.

**31వ డివిజన్‌లో..**

న్యూశాయంపేట : దాస్యం గెలుపు కోసం గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో శ్రీరాజరాజేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి దాస్యం అభినవ్ భాస్కర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

**9వ డివిజన్‌లో..**

హనుమకొండ సిటీ : దాస్యం వినయ్ భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి దాస్యం రేవతి 9వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శారద, ఆనంద్, నజీర్, రవి, తుల రమేశ్ పాల్గొన్నారు.

**కాజీపేటలో..**

కాజీపేట : వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. డివిజన్‌లో సీనియర్ నాయకుడు దుపెల్లి రఘు ఆధ్వర్యంలో డీజిల్ కాలనీ చౌరస్తా నుంచి మెయిన్ రోడ్డు, చౌరస్తా మీదుగా బీఆర్‌ఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి దశరథం, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, పసునూరి మనోహర్, కొత్త రవి, ఉడుతల బాబురావు, గబ్బెట శ్రీనివాస్, మర్యాల కృష్ణ, సిరిల్ లారెన్స్, శంకర్, నరేశ్, రాబర్ట్, పూర్ణిమ, విజయ, మాలతి, రేణుక, కాంపెల్లి లక్ష్మణ్, శ్రీనివాస్, పోతుల సాంబయ్య, కొండేటి సునంద్, శ్రీకాంత్, వేణు, మతీన్, భద్రయ్య, కక్కిరాజు, విజయ్‌భాస్కర్, రాజ్‌కుమార్, పప్పుల గోవర్ధన్, ప్రసాద్, నర్సింగరావు, వెంకటేశ్, వెంకన్న పాల్గొన్నారు.

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపును ఎవరూ ఆపలేరని కోఆర్డినేటర్ నార్లగిరి రమేశ్ అన్నారు. 29వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, సీనియర్ నాయకులు రాచర్ల రాము, గట్టు చందు గౌడ్, రుద్ర శ్రీను, ఎండీ షఫీ, కొప్పుల సతీశ్, తాళ్ళపెల్లి రమేశ్‌గౌడ్, నక్క జ్యోతి, ఎండీ తహసీనా, గుడిబోయిన శ్రీనివాస్, అలవాల జైరాజ్, వంగూరి వేంకటేశ్వర్లు, మహ్మద్ జలీల్‌పాషా, గౌస్‌పాషా, ఫర్దీన్, సింగారపు వంశీ,రాచర్ల లక్ష్మణ్, మహ్మద్ జావీద్, ఈటల రాధిక, గొట్టె హేమలత, శ్రీలత, అర్చన, రోజా, రాణి, పూజారి సారంగపాణి, తాళ్లపల్లి శంకర్, మైదం కరుణాకర్ పాల్గొన్నారు.



హనుమకొండ సిటీ : 9వ డివిజన్‌లో వృద్ధురాలిని అప్యాయంగా పలకరిస్తున్న దాస్యం రేవతి



కాజీపేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



గిర్మాజీపేట : నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ఎనుమాముల యార్డులో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రం, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ మీడియా సెంటర్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పించాలన్నారు. ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి రిసెప్షన్ కేంద్రానికి తరలించే సమయంలో ఎస్కార్ట్ కల్పించాలన్నారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, వీడియోగ్రఫీ, భద్రత చర్యలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. కాగా, కలెక్టరేట్‌లో ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన పలు సూచనలు చేశారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఎన్నికల అధికారులు ప్రసాద్, కిరణ్ ప్రకాశ్, సత్యనారాయణ పాల్గొన్నారు. కాగా, మహిళలు, యువత, దివ్యాంగుల కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. తెలిపారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలని, దీనిపై పార్టీలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రూ.50వేల విలువైన మద్యం బాటిళ్లు స్వాధీనం

సుబేదారి, నవంబర్ 27 : కారులో మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సోమవారం అదాలత్ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొని, రూ.50,880 విలువైన బాటిళ్లు, కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఓ కారు ఆపకుండా వెళ్లడంతో వెంబడించి పట్టుకున్నారు. కారు తనిఖీ చేయగా మద్యం బాటిళ్లు దొరికాయి. దీంతో కారులోని మచిలీ బజార్‌కు చెందిన మెరుగు లింగమూర్తి, సంగెం మండలం కొత్తగూడెంకు చెందిన డ్రైవర్ వాసం రామ్‌రాజును అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు.